TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 70 | ఆదివారం 27-10-2024 | పేజీలు : 5 | వెల :4/-



# సన్న వడ్లకు రూ. 500 బోనస్..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!

హైదరాబాద్ : రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రి మండలి అంగీకరించింది. అలాగే, హన్మకొండ , వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది.

2

- ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్
- సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి భూ కేటాయింపులకు కేబినెట్ ఆమోదం
- హన్మకొండ , వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదం
- ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్
- రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ క్యాబినెట్ నిర్ణయం
- మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..
- స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు అప్పగించిన సర్కార్

## టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది: సీఎం చంద్రబాబు

- మంగళగిరిలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన చంద్రబాబు
- టీడీపీ రాకముందు తెలుగువారికి సరైన గౌరవం లేదని వ్యాఖ్యలు
- టీడీపీ ఒక పొలిటికల్ యూనివర్సిటీ అని వెల్లడి




అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేడు మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. టీడీపీ రాకముందు తెలుగు వారికి సరైన గుర్తింపు లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని, అనేకమంది నేతలను తయారుచేసిన పార్టీ అని అభివర్ణించారు. కార్యకర్తల కోసం శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేసి డిగ్రీలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ భావంతో ముందుకు వెళుతూ ప్రతిభకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీ... జాతీయస్థాయిలో టీడీపీ పోషించిన కీలకపాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదు అని వివరించారు. పార్టీ కార్యక్రమాలకు టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామని, ఎవరికి పదవి ఇచ్చినా అన్ని జాగ్రత్తలు తీసుకుని, అన్ని అంశాలు పరిశీలించాకే ఇస్తానని చంద్రబాబు వెల్లడించారు.

టీడీపీ పనైపోయిందని గతంలో మాటలు వినిపించాయని, ఆ మాటలు అన్నవారు ఇప్పుడేమయ్యారు? అని ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లతో మనం పోరాడాల్సి వస్తుందని ఊహించలేదు... గత ఐదేళ్ల కష్టాలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నాం అని వ్యాఖ్యానించారు. మొన్నటి ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ ఓ చరిత్ర అని చంద్రబాబు చెప్పారు. సోషల్ రీఇంజినీరింగ్ చేశామని, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు మరోసారి పార్టీ నేతలు, కార్యకర్తలకు

మిగతా 2లో

### తాగు నీటి సమస్యల పరిష్కారానికి

## టోల్ ఫ్రీ - మంత్రి సీతక్క

- మిషన్ భగీరథపై అధికారులతో సమీక్ష
- ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించండి
- విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



హైదరాబాద్: తాగునీటి సమస్యల ఫిర్యాదుల కోసం త్వరలో టోల్ ఫ్రీ నంబర్ ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మిషన్ భగీరథ కార్యాలయంలో అధికారులతో మంత్రి రివ్యూ నిర్వహించారు. ఎక్కడా తాగు నీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలన్నారు. రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిలువలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులపై మీద దృష్టి సారించాలని ప్రతి ఐదారు నియోజకవర్గాలను ఒక యూనిట్ గా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారని తెలిపారు. వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత కూడా బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు ఆధారపడుతున్నారని ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలన్నారు.ప్రతి ఇంటికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టడంతో పాటు మిషన్ భగీరథ ట్యాంకులను

మిగతా 2లో

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ సిస్టం .. చర్యలు తీసుకోవాలని రేవంత్‌కు కిషన్ రెడ్డి సూచన

- అనేక ప్రాంతాల్లో ఓపెన్ డ్రైనేజీలు
- వర్షం పడితే ఇళ్లలోకే మురుగు నీరు
- వరల్డ్ క్లాస్ సిటీలో దుర్భర పరిస్థితులు
- బ్యూటీఫికేష్ కంటే ముందు దీన్ని బాగుచేయాలి
- కావాల్సినన్ని నిధులు విడుదల చేయండి
- రేవంత్ సర్కార్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచన



హైదరాబాద్ : చిన్నపాటి వర్షం పడితే డ్రైనేజీ వాటర్ ఇండ్లలోకి రావడంతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్ మెట్ డివిజన్, ముషీరాబాద్ డివిజన్‌లలో కేంద్రమంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక బస్తీలు, హైదరాబాద్ చుట్టుపక్కల

మిగతా 2లో

## దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది.. మంత్రి పొన్నం

- జిల్లాలో 23వేల మంది విద్యార్థులకు షూ పంపిణీ
- గుడ్ టచ్.. బ్యాడ్ పై విద్యార్థుల రోల్ ప్లే
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. చిగురు మామిడి మండలం చిన్న మల్కనూరు మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. మోడల్ స్కూల్ లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడ్ టచ్.. బ్యాడ్ పై విద్యార్థుల రోల్ ప్లే ను వీక్షించారు. ముల్కనూరు మోడల్ స్కూల్ లో విద్యార్థులకు షూస్

మిగతా 2లో

## మహా డిప్యూటీ సీఎం కంటే ఆయన భార్యే ధనవంతురాలు!

- నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఫడ్నవీస్
- 2019తో పోలిస్తే భారీగా పెరిగిన ఫడ్నవీస్ దంపతుల ఆస్తులు
- అమృత పేరు మీద రూ.2.33 కోట్ల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్
- సొంత కారు లేదని అఫిడవిట్‌లో తెలిపిన ఫడ్నవీస్



2

## పద్మశ్రీ గుస్సాడి రాజుకు అంతిమ వీడ్కోలు

- మూగబోయిన గోండు పల్లెలు
- మార్లవాయిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాని మోదీ, సీఎం రేవంత్ సంతాపం
- ఆదివాసీ సంస్కృతి, నృత్య కళలకు జీవం పోసిన రాజు



2లో

## తెలంగాణలో తిరుగుబాటు

- తెలంగాణలో ఉద్యమం నాటి పరిస్థితులు
- హామీలను నెరవేర్చకపోవడమే కారణం
- ప్రజల పక్షాన పోరాటానికి మేమున్నాం
- స్పష్టం చేసిన బీఆర్ఎస్ నేత కేటీఆర్

2



## విప్లవం సృష్టిద్దాం! ఏపీకి పెట్టుబడులతో రండి : ఇన్వేస్టర్లకు నారా లోకేష్ పిలుపు



2లో

- టెక్నాలజీ రంగంలో అవకాశాలు పెరిగాయి
- ఏపీలో శరవేగంగా అభివృద్ధికి అడుగులు
- ప్రతి వంద రోజుల లక్ష్యంతో పని చేస్తున్నాం
- పీ -4 విధానాలతో పేదరిక నిర్మూలనకు కృషి
- ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ మా విధానం.. తరలిరండి
- పెట్టుబడులకు పెద్ద ఎత్తున అవకాశాలు
- పారిశ్రామికవేత్తల భేటీలో మంత్రి లోకేష్

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
ఆదివారం 27 అక్టోబర్ 2024

# సన్న వడ్లకు రూ. 500 బోనస్..

ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్ ఇచ్చింది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**మేఘా సంస్థకు మరో అరుదైన అవకాశం..**
**స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ బాధ్యతలు అప్పగించిన సర్కార్**

తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (%వీజు×ూ%). మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి 200 కోట్ల సాయం ప్రకటించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది.తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చేలా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.

ఇందులో భాగంగా హైదరాబాద్ శివారులో ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మించాలని సంకల్పించారు. ఇటీవల రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వానికి అండగా ఉండేందుకు మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూనివర్సిటీ భవన నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజనీరింగ్ సంస్థ స్వీకరిస్తున్నట్లు ప్రకటించింది.

శనివారం(అక్టోబర్ 26) సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా సంస్థ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించింది. ఈమేరకు సర్కార్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా సంస్థ ప్రకటించింది.

యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామన్న మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు.

ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను మేఘా సంస్థ ప్రతినిధులు ఈ సమావేశంలో ప్రదర్శించారు.

వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా మార్పులతో ప్రతిష్టాత్మక నిర్మాణాకి సంసిద్ధత వ్యక్తం చేశారు మేఘా సంస్థ ప్రతినిధులు.

ఇటీవల తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు.

యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు.. పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని పలువురు పారిశ్రామికవేత్తలు కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా నియమించారు.

# తాగు నీటి సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ - మంత్రి సీతక్క

తరచు శుభ్ర పరచాలని ఆదేశించారు. పైప్ లైన్ల లీకేజీ ని అరికట్టాలన్నారు. తాగునీటి సరఫరా పై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించాలని సూచించారు. నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూటీ చేయాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్ ను రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ప్లాన్ ఉండాలని, ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీళ్లు రాక పోతే ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలన్నారు. మనిషికి నీరు అత్యంత కీలకం అని అందువల్ల కోట్ల మంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయన్నారు.

ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత సమ్మర్ లో నీటి ఎద్దడి వున్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని, 13,456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామన్నారు.

**దీపావళి తర్వాత రైతులకు మరోసారి రుణమాఫీ...**

అధికారంలోకి వచ్చిన రెండు మూడు నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, మిగతా వారికి దీపావళి పండగ తర్వాత రుణమాఫీ చేస్తామన్నారు మంత్రి సీతక్క. అలాగే ఏజెన్సీలో సాగుచేసుకుంటున్న గిరిజన రైతుల భూములకు పట్టాలు ఇస్తామని చెప్పారు.

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .దీపావళి తర్వాత నాలుగు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నారు..

కాగా, భూమి పట్టాలు చేయిస్తామంటూ దళారులు వస్తున్నారని.. ఎవరిని నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వమే అర్హులకు పట్టాలు ఇస్తోందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో తిరుగుబాటు

**హైదరాబాద్:** రాష్ట్రంలో సమస్యల పరిష్కారం కోసం జనం రోడ్లెక్కుతున్నారు. పది నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కార్‌పై ప్రజలు తిరగబడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో మరోసారి ఉద్యమం నాటి పరిస్థితులు వచ్చాయని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీయే మళ్లీ ప్రత్యర్థి అని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీతో రైతులను దోఖా చేయడం అమానుష మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దుర్మార్గమంటూ మండిపడ్డారు.

**ఉద్యోగాల జాతర హామీకి పాతర..**

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల జాతర అనే హామీకి పాతరేసి నిరుద్యోగుల ఆశలను చిదిమేశారని, రోడ్డెక్కినా కనికరించడం లేదని కేటీఆర్ విమర్శించారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సకల జనుల సంక్షేమ తెలంగాణ.. నేడు కాంగ్రెస్ పాలనలో సంక్షోభం వైపు పయనిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే తెలంగాణ అగ్గి మండుతున్నదని, సర్కార్ విధానాలపై జనం తిరగబడుతున్నారని వెల్లడించారు. తెలంగాణ దళం, గళం ఎప్పటికీ బీఆర్ఎస్సేనని, పేగులు తెగేదాకా ప్రజల కోసం కొట్లాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణను అవకాశవాదుల నుంచి కాపాడుకుంటామని తెలిపారు.

**తెల్లబంగారం తెల్లబోతున్నది..**పత్తి కొనుగోళ్లలో దళారుల చేతిలో రైతులు చిత్తవుతున్నారంటూ కెటిఆర్ అన్నారు.. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు." తెల్ల బంగారం తెల్లబోతున్నది బోనస్ దేవుడెరుగు..మద్దతు ధరకే దిక్కులేదు పత్తి రైతు దళారుల చేతిలో చిత్తవుతున్నాడు సీసీఐ కొర్రీలు పెట్టి..సాకులు చూపెట్టి కొనుగోళ్లు నిలిపేసింది రైతన్న ఆగమైతుంటే..పట్టించుకోవాల్సిన ప్రభుత్వం పత్తా లేదు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని రైతు డిక్లరేషన్‌లో చెప్పి..ఇప్పుడు ఉలుకూ పలుకూ లేకుండా కూర్చున్నది కాంగ్రెస్ సర్కారు. రాష్ట్రంలో వరి తర్వాత రెండో అతిపెద్ద పంట పత్తి.. కీలకమైన కాటన్ కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చొరవ లేదు..శ్రద్ధలేదు..ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న బుద్ధిలేదు. ఇప్పటికే..దొడ్డు వడ్లకు బోనస్ ఎగ్గొట్టి దగా చేసారు..సన్నాలకు షరతులు పెట్టి కొర్రీలు వేస్తున్నారు..పత్తి రైతును కూడా చిత్తు చేస్తున్నారు. కర్షక ద్రోహి కాంగ్రెస్..రైతు డిక్లరేషన్ బోగస్." అంటూ ట్విట్ చేశారు.

# విప్లవం సృష్టిద్దాం! ఏపీకి పెట్టుబడులతో రండి : ఇన్వేస్టర్లకు నారా లోకేష్ పిలుపు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, టెక్నాలజీ రంగంలో నవీన పోకడలతో ముందుకు వెళ్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. ఏఐతో ఫ్యూచర్‌లో ఎన్నో అవకాశాలున్నాయని, విప్లవం సృష్టిద్దాం.. పెట్టుబడులతో తరలిరావాలని ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చారు. వై2కే బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్‌లోని ఏఐ అవకాశాలను అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.

అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో శనివారం భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్ లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయని, పరిపాలనలో ఏఐ వినియోగంతో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించటానికి తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు.

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో యువ నాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారే ఉన్నారని మంత్రి లోకేష్ తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధితో పేదరిక నిర్మూలనకు విజనరీ సీఎం చంద్రబాబు సరికొత్త పీ-ఫోర్ విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రతి వంద రోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని మంత్రి లోకేష్ చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్‌గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కేజీ టు పీజీ పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామివేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు.

భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు.

తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ఐటీ శాఖా మంత్రి లోకేష్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కి స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ' విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు లోకేష్ అమెరికాలో పర్యటించనున్నారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ' 9వ సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

# మీ కొడుకుని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం.. బయటపడాలంటే డబ్బు ఇవ్వండి


- పోలీసుల పేరుతో.. రూ.50 వేలు వసూలు
- మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు



**వెంగళరావునగర్, అక్టోబర్ 25:** మీ కుమారుడిని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం.. అతడు కేసు నుంచి బయటపడాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేసిన నేరగాళ్లు.. పలు దఫాలుగా బాధితురాలి నుంచి రూ.50 వేలు వసూలు చేశారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. శాతవాహన కాలనీ, నారాయణపేటకు చెందిన రబియా నాజ్‌నీన్ రహ్మత్‌నగర్‌లోని తమ బంధువుల వద్దకు వచ్చింది. ఈ సమయంలోనే ఆమెకు వాట్సాప్ కాల్ వచ్చింది.మేము హైదరాబాద్ పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ కుమారుడిని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం.. అని చెప్పారు. తన కుమారుడితో మాట్లాడించాలని తల్లి కోరగా.. మాట్లాడే స్థితిలో లేడని.. మీ బాబు ఏడుపు వినండి.. అంటూ నలుగురి ఏడ్పులు వినిపించారు. అందులో ఉన్నది తన కుమారుడి గొంతునేని భావించింది. బాధితురాలిని కేసు పేరుతో భయపెట్టిన నేరగాళ్లు రూ.50 వేలు వసూలు చేశారు. ఇంకా డబ్బు డిమాండ్ చేయడంతో అనుమానించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును బాధితురాలు నివాసముండే నారాయణపేటకు బదిలీ చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# ఆన్‌లైన్‌లో డ్రగ్స్.. మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్



**హైదరాబాద్:** డ్రగ్స్‌కు హైదరాబాద్ అడ్డగా మారుతున్నది. నిన్న హుమాయునగర్‌లో ఎండీఎంఏను విక్రయిస్తున్న నలుగురిని పట్టుకున్న పోలీసులు.. ఇవాళ ఆన్‌లైన్‌లో డ్రగ్స్ అమ్ముతున్న ఓ ముఠా గుట్టురట్టు చేశారు. హాజీపూర్ కేంద్రంగా దేశవ్యాప్తంగా మత్తు ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు. మత్తు, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ఏడుగురిని టీన్యాబ్ పోలీసులు పట్టుకున్నారు. హాజీపూర్‌లోని సుశీలదేవి హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఓ కెమిస్ట్‌తో కలిసి ఇంజెక్షన్లు తరయారు చేస్తున్నారని, సర్వసతి ఎంటర్‌ప్రైజెస్, ఫార్మా డిస్ట్రిబ్యూటర్ పేరుతో సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. వాటిని ఆన్‌లైన్, ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తున్నారని తెలిపారు.పంజాగుట్టకు చెందిన నయీముద్దీన్.. పాట్నాలోని విజయ్‌కుమార్ గుప్తా ద్వారా డ్రగ్స్ క్రయ విక్రయాలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 88 లక్షల డ్రగ్ ఇంజెక్షన్లు సరఫరా చేశారన్నారు. హైదరాబాద్‌లోనే వెయ్యి వరకు అమ్మారన్నారు. ప్రధాన నిందితుడు విజయ్‌కుమార్ గుప్తా, నయీముద్దీన్‌తోపాటు ఇంజెక్షన్లు కొనుగోలు చేసిన మహేశ్, లవణ్‌కుమార్, సురేశ్, మనీశ్‌లను అరెస్టు చేశామన్నారు.

# డీపీ సభ్యత్వ కార్డు ఉంటే సమాజంలో ఓ గౌరవం ఉంటుంది: సీఎం చంద్రబాబు

స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మద్యం, ఇసుక వ్యవహారంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఇసుక దందా చేస్తే తిరుగుబాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఇసుక విధానంలోకి చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ కుట్ర చేస్తుందని బాబు పేర్కొన్నారు. అలాగే మద్యం కూడా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని తెలిపారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

గత వైసీపీ పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారి త్యాగాలను గుర్తుంచుకుని సముచిత న్యాయం చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు ఇస్తున్నట్లు బాబు చెప్పుకొచ్చారు. ఇటీవల జరిగినవి ఎన్నికలు కాదని రాక్షసుడితో యుద్ధమని పేర్కొన్నారు. పార్టీకి గ్రామం నుంచి రాష్ట్రం వరకూ పటిష్టమైన యంత్రాంగం ఉందన్నారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో సంక్షోభాలు దాటామని తెలిపారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ సిస్టం.. చర్యలు తీసుకోవాలని రేవంత్‌కు కిషన్ రెడ్డి సూచన

కాలనీల్లో ఓపెన్ డ్రైనేజీ ఉందని, నేటి వరకు ఆయా ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోయే అవకాశం ఉందని తెలిపారు.

**ఫండ్స్ రిలీజ్ చేయాలి..** హైదరాబాద్ విషయంలో హైలెవల్ మీటింగ్ ఏర్పాటు చేసి కావాల్సిన నిధులు మంజూరు చేసి నగరాన్ని రక్షించాలని సీఎం రేవంత్‌ను కిషన్ రెడ్డి కోరారు.. దురదృష్టవశాత్తు గత కొన్నిరోజులుగా క్రాంటాక్టర్లకు బిల్లులు రావడం లేదని.. మంజూరు అయిన పనులకు టెండర్లను పిలిస్తే క్రాంటాక్టర్లు ముందుకు రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అలాగే.. మునిసిపల్ కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముందు ఈ విషయాలు పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు.

**బ్యూటీఫికేషన్ కంటే ముందు..** లక్షా యాభై వేల కోట్లతో మూసీ నది బ్యూటిఫికేషన్ చేస్తామని సీఎం రేవంత్ పదే పదే చెప్తున్నారని, అంతకుంటే ముందు బస్తీలల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే , హైదరాబాద్‌కు మూసీ బ్యూటిఫికేషన్ అవసరమే.. కానీ పేదవాళ్ల ఇండ్లను తొలగించకూడదని డిమాండ్ చేశారు. పారిశ్రామిక రంగం, ఐటీ, ఫార్మా, డిఫెన్స్, హెల్త్ సెక్టార్, విద్యారంగాల్లో హైదరాబాద్ వేగవంతంగా ముందుకెళ్తుందని, అందుకు అనుగుణంగానే మౌలిక వసతుల కల్పనలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది.. మంత్రి పొన్నం

పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాలో 23వేల మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పాఠశాల ప్రభుత్వం ప్రజలపాలనలో పార్లమెంట్ ఎన్నికలకు ముందు వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 25వేల పాఠశాలల్లో 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. మోడల్ స్కూల్ లో 11సంవత్సరాల తరువాత ట్రాన్సఫర్ జరిగిందన్నారు.. 19వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35వేల మందికి బదిలీలు చేపట్టామన్నారు.

# పద్మశ్రీ గుస్సాడి రాజుకు అంతిమ వీడ్కోలు

**హైదరాబాద్ :** ఆదివాసీ రాజ్ గోండుల ప్రాచీన కళలు, గుస్సాడి నృత్య సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పి తిరిగిరాని లోకాలకు వెళ్లిన పద్మశ్రీ కనకరాజు ఇక లేరు అన్న వార్తతో గిరిజన గూడెంలు మూగబోయాయి. ఆదివాసులకు పెద్దదిక్కుగా, అరుదైన గుస్సాడి నృత్య కళతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చి పెట్టిన కనకరాజు అకాల మరణంతో గిరిజనులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా జైనూరు మండలం మార్లవాయి గిరిజన గూడెంలో అస్తమా వ్యాధితో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం కనకరాజు (70) మృతి చెందగా పెద్ద సంఖ్యలో గిరిజనులు చేరుకొని నివాళులర్పించారు. 1980 లో అప్పటి దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో రిపబ్లిక్ డే వేడుకల్లో ఇచ్చిన కనకరాజు గుస్సాడీ నృత్య ప్రదర్శన ప్రశంసల వర్షం కురిపించింది. 2021 నవంబర్‌లో భారత ప్రభుత్వం ఆదివాసి సాధారణ బిడ్డకు పద్మశ్రీ అరుదైన అవార్డుతో సత్కరించింది. తాను పుట్టిన మార్లవాయి గ్రామంలోనే నేటి తరం యువకులకు గుస్సాడీ నృత్యంపై శిక్షణ కల్పించేలా ప్రత్యేకంగా కోటి రూపాయలను మంజూరు చేసింది. ఈ శిక్షణ కేంద్రం ద్వారానే గుస్సాడీ నృత్య గురువుగా ఎందరో మంది కళాకారులను రాజు తీర్చిదిద్దారు.

**అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు భౌతికకాయాన్ని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. పెద్ద దిక్కును కోల్పోయామని గిరిజనులు కంటతడి పెట్టారు. ప్రభుత్వం అధికార లాంఛనాలతో, ఆదివాసి సంస్కృతి ఆచారాల కనుగుణంగా అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పుష్పగుచ్ఛంతో నివాళులర్పించి కడసారి వీడ్కోలు పలికారు.

**కనకరాజు భావితరాలకు దిక్సూచి : ప్రధాని మోదీ**

"గుస్సాడి రాజుగా పేరుగాంచి, అంతరించిపోతున్న సంప్రదాయ నృత్య కళలకు జీవం పోసిన రాజు అకాల మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం. రాజు భౌతికంగా లేకపోయినా భావితరాలకు దిక్సూచిలా గుస్సాడీ కి పూర్వ వైభవం తీసుకురావాలి" అని ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ కనకరాజు కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కనకరాజు మృతి గిరిజనులకు తీరనిలోటని వారు పేర్కొన్నారు. కనకరాజు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# మహా డిప్యూటీ సీఎం కంటే ఆయన భార్యే ధనవంతురాలు !

**మహారాష్ట్ర :** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఫడ్నవీస్ శుక్రవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అఫిడవిట్ ప్రకారం ఫడ్నవీస్ కంటే ఆయన భార్య అమృతకు ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. 2019తో పోలిస్తే 2024 నాటికి ఫడ్నవీస్ ఆస్తులు భారీగా పెరిగాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.1.24 లక్షలు కాగా, ఆయన భార్య ఆదాయం రూ.18.27 లక్షలుగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.38.73 లక్షలు కాగా, భార్య ఆదాయం రూ.79.30 లక్షలకు పెరిగింది.

2019-20 నుంచి 2023-24 కాలంలో ఫడ్నవీస్ ఆదాయం రూ.1.66 కోట్లు కాగా, ఇదే కాలంలో ఆయన భార్య ఆదాయం రూ.5.05 కోట్లుగా ప్రకటించారు. తనకు రూ.62 లక్షల రుణాలు, తనపై నాలుగు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు ఫడ్నవీస్ పేర్కొన్నారు.

అఫిడవిట్ ప్రకారం ఫడ్నవీస్ కంటే ఆయన భార్య అమృత ఆస్తులు ఎక్కువగా ఉన్నాయి. గత ఐదేళ్ల కాలంలో వీరి ఆదాయం రూ.4.57 కోట్లు పెరిగింది. తమకు రూ.13.27 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ల్యాండ్, 1.35 కిలోల బంగారం ఉందని తెలిపారు. తమకు సొంత కారు లేదని పేర్కొన్నారు. 2019 అఫిడవిట్ ప్రకారం అమృతకు రూ.2.33 కోట్ల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. 2024 నాటికి షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.5.62 కోట్లకు పెరిగింది. 2019లో ఫడ్నవీస్ రూ.45.94 లక్షలు, అమృత రూ.3.39 కోట్ల చరాస్తులు కలిగి ఉన్నారు. అయితే వీరి చరాస్తులు 2024 నాటికి రూ.7.52 కోట్లకు పెరిగాయి. 2019లో ఫడ్నవీస్ పేరిట రూ.3.78 కోట్లు, అమృత పేరిట రూ.99.39 లక్షల చరాస్తులు ఉండగా, 2024 నాటికి ఇరువురి చరాస్తుల విలువ రూ.5.63 కోట్లకు పెరిగింది.

## గోల్ హనుమాన్ ఆలయంలో దామోదర మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



**మెట్ పల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 26:**మెట్ పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయంలో దామోదర మాసం పురస్కరించుకొని ఆలయ పూజారి మదన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హనుమాన్ చాలీసా దండకం సహస్రనామార్చన అనంతరం సర్వలోక శాంతి కొరకు 108 మట్టి ప్రమిదలతో దీపారాధన చేశారు భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నియోజకవర్గంలో భూ రిజిస్ట్రేషన్ పరిష్కారంరానికై మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కొన్ని కాలనీల్లో వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లో రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేశారు. అనుమతు లతో పాటు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. యథాతతంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దుర్గారావు, అప్పారావు,వెంకట రమణయ్య,ఓబుల్ రెడ్డి, సత్యం,హర్షారెడ్డి, రాజేష్, రాజివ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు



**కూకట్పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :**కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో 10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు మళ్లీ నేడు పెండింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవని అయినా పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నాను నేను అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ ని ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్థ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయి అని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలియచెప్పాలన్నారు. గత రెండుసార్లుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు.

## నిందితుడు బురిడీ బాబాను 15 గంటల్లో పట్టుకున్న పోలీసులు



**యాదాద్రి భువనగిరి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :**ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామం మధిర శేరుబావీ దగ్గర శుక్రవారం రోజు సత్తిరెడ్డి ఇంటికి బాబా వేషధారణలో వచ్చి బాగుచేస్తానని రూ. 38,500 నమ్మించి, మోసగించిన కేసులో నిందితుడు షేక్ సత్తార్ మియా తండ్రి జానీమియా వయస్సు56సంవత్సరాలు గ్రామం తోపుచర్ల మండలం మాడ్గులపల్లి జిల్లా నల్లగొండ. శేరుబావీ సత్తిరెడ్డి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ బురిడీ బాబాను ఆత్మకూరు(ఎం)మండల పోలీసులు చాకచక్యంగా 15గంటల్లో పట్టుకుని స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పోలీసులను సింగారం గ్రామం మరియు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# ఆటల్లో గెలుపోటములు సహజం, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి







- క్రీడల్లో పాల్గొన్న యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేయాలి
- యువత భారీ ఎత్తున పాల్గొని విజయవంతంగా పూర్తి అయిన వాలీబాల్ టోర్నమెంట్
- వాలీబాల్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :**పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ వాలీబాల్ గ్రౌండ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లా పోలీసులకు మరియు యువతకు సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగిందని గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, ఏ ఆటలోనైనా గెలుపు,ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి అన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం మన చెంతకి చేరితుందని అని అన్నారు. ఇక్కడ కి వచ్చిన క్రీడాకారులు మంచి ప్రతిభ చూపించారూ అన్నారు. భవిష్యత్తు లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపున్యాభివృద్ది చేసుకొని చదువు ,క్రీడలపై దృష్టి సారించాలని యొక్క టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి దోహదపడుతాయి. స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడల పోటీల నిర్వహణకు పోలీస్ శాఖ తరుపున యువతకు ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని అన్నారు.యువకులు చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సంపాదించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గెలుపొందిన మొదటి మూడు జట్లకు షీల్డ్ మరియు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. ఈ యొక్క మెగా వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతం చేయడం లో కృషి చేసన పోలీస్ అదికారులు, సిబ్బంది ఈ యొక్క వాలీబాల్ టోర్నమెంట్ను కు సహకరించిన పీఈటీలకు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి షీల్డ్ ను అందజేసి అభినందించారు.మొదటి బహుమతి జగిత్యాల రూరల్ జట్టు,రెండవ బహుమతి మెట్ పల్లి జట్టు, మూడవ బహుమతి కోరుట్ల జట్టు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీలు రవీంధ్ర కుమార్, రఘు చందర్, ఉమా మహేశ్వర రావు, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, రామక్రిష్ణ, వేణు, ఐటి కోర్,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,రఫిక్ ఖాన్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి





## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** నేరం చేసిన వారికి శిక్ష తప్పదనే భయం కలిగిస్తే సమాజంలో చాలా వరకు నేరాలు కంట్రోల్ లో ఉంటాయని జిల్లా ఎస్పీ గారు అన్నారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్టులో పెండింగ్ కేసులపై, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలం ను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారుల పనితీరులో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేసుల్లో నిందితులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని, కోర్టు అధికారుల తో సమన్వయంతో పని చేయడం ద్వారా సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. బాధితులకు, సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో పిపిల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు.ఈ యొక్క సమావేశం లో డిఎస్పీ రవీంద్ర కుమార్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,సిఎంఎస్ ఎస్.ఐ రాజు నాయక్, లు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు



**మెట్ పల్లి / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** ఏఐటియుసి మున్సిపల్ కార్మిక రంగం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్ కార్యదర్శి వి జైపాల్ రెడ్డి మెట్పల్లి మున్సిపల్ కార్మికులను కలిసి సమావేశమై చర్చించి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఈఎస్ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు, చీపిరిలు, సబ్బులు, బూట్లు, బ్లౌజులు, వెంటనే ఇవ్వాలి అలాగే వీరికి జీతాలు 1 నుండి 5 తారీకు లోపు జీతాలు ఇవ్వాలి రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ 01 0 హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి సీఎల్ పండగ సెలవులు డిఎమ్ఏ సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలి అలాగే క్యేటరింగ్ ల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలి పై సమస్యల మీద తక్షణమే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్, నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, టి సుమన్, వాజిద్, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 26 :**కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన మారంపల్లి సుధీర్ మూడు రోజుల క్రితం గల్ఫ్ దేశమైన బెహరాన్ లో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తొందరలోనే మృతదేహాన్ని ఇక్కడికి తెప్పిస్తామని అన్నారు ప్రభుత్వపరంగా సుధీర్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోరుముంతల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి, మారంపల్లి మురళి, మారంపల్లి రమేష్, పల్లి శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు

# పోలీస్ అమరవీరుల త్యాగాలను పూర్తిగా తీసుకోవాలి

## ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

## అమరవీరులసంస్మరణ వారోత్సవాల బైక్ ర్యాలీ



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 26 :**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా, శనివారం నిర్మల్ పట్టణంలో జిల్లా పోలీస్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ర్యాలీని ప్రారంభించి, పోలీస్ అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా క్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజల భద్రత, శాంతి రక్షణలో పోలీసులు అమూల్య సేవలను అందిస్తారని, ఈ సందర్భంగా అమరులైన పోలీసు సిబ్బంది త్యాగాలను గుర్తించుకునేలా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలతో మరింత సమీపంగా ఉండి వారి విశ్వాసం పొందేందుకు పోలీసుల సేవలు కొనసాగాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలు పాటించడంలో ప్రజల బాధ్యతను గుర్తు చేస్తూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం అత్యవసరమని ఎస్పీ పేర్కొన్నారు. వాహనదారులు చేసే చిన్న తప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ డా. జానకి షర్మిలతో పాటు అదనపు ఎస్పీ అవినాష్ కుమార్, సీఐలు గోపినాథ్, నవీన్ కుమార్, మరియు అనేక మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళారుల ప్రమేయం లేకుండా పీఎం విశ్వకర్మ పథకం

## పీఎం విశ్వకర్మ శిక్షణ పొందిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేత



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** కుల వృత్తుల దారులకు ఉపాధి కల్పించాలని గొప్ప ఆలోచనతోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పీఎం విశ్వకర్మ పథకంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి అదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక భాగ్యనగర్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుల వృత్తుల ను అభివృద్ధి చేసేందుకు, వారికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతోనే పీఎం విశ్వకర్మ యోజన పథకం ప్రారంభించి సంవత్సరం పూర్తి కావస్తుందన్నారు. ఈ పథకం లో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రుణం పొందే అవకాశాన్ని కల్పిస్తుంది అన్నారు. ఆన్లైన్లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన ద్వారా కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు ఆ తర్వాత కేంద్రం నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో నగదు జమ చేసిందన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత రుణం తీసుకున్న లబ్ధిదారులు సక్రమంగా వాయిదా పద్ధతులను ద్వారా డబ్బులు కట్టుకుంటే మళ్లీ తిరిగి రెండు లక్షల రూపాయలు వారికి రుణం ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుంటారు అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు పీఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ ద్వారా రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పట్టణ ప్రాంతంలో 25%, గ్రామీణ ప్రాంతాలలో 35 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఏదైనా సంక్షేమ పథకాలు ప్రజలు సరైన రీతిలో వాటిని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎవరైనా బ్యాంకుకు వస్తే వారికి రుణాలు ఇచ్చే విధంగా అధికారులు చరోచూపాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో. పీఎం విశ్వకర్మ సుధాకర్ . శ్యామల. భారతీయ జనతా పార్టీ ఆదినాథ్. లాలామున్న. సంజు. గంటా సురేష్ పద్మ కృష్ణ. దశరథ్ నరేష్ తదితరులు ఉన్నారు

# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ పత్తి పంటలను పరిశీలించడం జరిగింది ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చు పురుగులు ఆశించే అవకాశాలు ఉందన్నందున ముఖ్యంగా తామర పురుగు, తెల్ల దోమ, పీను బంక పత్తి పంటను ఎక్కువ ఆశించే అవకాశాన్ని తోటలలో గమనించడం జరిగింది. రైతులు రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే అసెటమీప్రిడ్ 50 గ్రాములు పరేఖ లేక తయ మిథ్యాక్జిమ్ అనే మందు ఎకరాకి 40 గ్రాములు లేక ఇమీడా క్లోప్రేడ్ అనే మందు 60 మిల్లీలీటర్లు చొప్పున పిచికారి చేసుకొని తమ పత్తి పంటను రసం పీల్చు పురుగుల భారీ నుండి రక్షించుకోవచ్చు అని చెప్పడం జరిగింది పరిశీలనలో మాజీ సర్పంచ్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# పోలీస్ సిబ్బంది అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి





## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని , వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ%శీ%లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు హాజరై పోలీస్ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. ఈ వైద్య శిబిరంలో అధికారులకు,సిబ్బందికి నిపుణులైన ఆర్తోపెటిక్,జెనరల్ పిజిషియన్, జెనరల్ సర్జరీ , ఆప్టోల్మిక్,జైనాలోజి కార్డియాలోజి, వైద్యులతో నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండే ఉండడం అనేది ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి ఇది చాలా అవసరం అని అన్నారు. పోలీస్ అదికారులు, సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు లు,యోగ, క్రీడల నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు.ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన మెడికల్ హాస్పిటల్ డాక్టర్స్ కి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు



తెలిపారు. ఈ శిభిరంలో 300 మంది పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, రఘు చందర్, ఉమా మహేశ్వర రావు, వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దిలీప్‌రెడ్డి, డాక్టర్ ప్రతిష్టారావు, డాక్టర్ అనీష్, డాక్టర్ తాహా, డాక్టర్ హర్షిత్, ఆర్.ఐ లు కిరణ్ కుమార్, రామక్రిష్ణ, వేణు, ఐటి కోర్,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,రఫిక్ ఖాన్, పోలీస్ సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి భారీ స్పందన





**అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా**
**జిల్లాలో నాలుగు చోట్ల రక్తదాన శిబిరం ఏర్పాటు**
**జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా రక్తదానం**
**చేసిన 250 మంది పోలీసులు ప్రజలు యువత**
**స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా**
**నిలిచిన జిల్లా ఎస్పీ, సోదరుడు, మిత్రుడు**
**ఒకప్పటి పోలీసు ప్రాణ త్యాగాల ఫలితమే ప్రస్తుత**
**ప్రశాంత జిల్లాకు కారణం**
**జిల్లా ఎస్పీ గౌష్ ఆలం**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :**పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నాలుగు చోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. శనివారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేయబడిన రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. తదుపరి అమరవీరుల స్తూపం చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్ మరియు ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ నందు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాలలో దాదాపు జిల్లా వ్యాప్తంగా 250 యూనిట్ల పోలీసులు, ప్రజలు, ఔత్సాహికుల రక్తాన్ని రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేయడంతోపాటు, సోదరుడు డాక్టర్ జిలాని, మరియు మిత్రుడు వికాస్ ఐఆర్ఎస్ రక్తదానాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అమరవీరుల సమస్మరణ వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఒకప్పటి పోలీసులు చేసిన త్యాగాలను జిల్లా ప్రజలకు సవివరంగా వివరించి పోలీసులు చేసే విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు పోలీసుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.



వృత్తిరీత్యా పోలీసులు డాక్టర్లు ఉన్నతమైన వ్యక్తిత్వం%ఎ% భావాలు కలవాలని వారిని ప్రజలు గౌరవించాలని సూచించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో పోలీసులు డాక్టర్లు ముఖ్యపాత్ర పోషిస్తూ విధుల నిర్వర్తించడం జరిగిందని గుర్తు చేశారు. ఒకప్పటి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసులు సంఘవిద్రోహశక్తులతో%ఎ% పోరాడి ప్రస్తుత ప్రశాంత వాతావరణానికి కారణంగా నిలిచారని తెలియజేశారు. రక్తదానం శిబిరం పెద్ద ఎత్తున ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా, ముఖ్య వ్యక్తుల పర్యటన సందర్భంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు వారి జీవితాలను త్యాగం చేస్తూ, కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో డిఎం అండ్ హెచ్ ఓ కృష్ణ, డాక్టర్లు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, బి సురేందర్ రెడ్డి, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిమ్స్ సిబ్బంది, ఎన్జీవో నాయకులు, ప్రజలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు




**ఎమ్మెల్యే కూనంనేని కృషి అభినందనీయం**
**కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాల**
**అభివృద్ధికి కృషి చేస్తున్న కూనంనేని**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు అన్నారు శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు కృషితో నియోజవర్గం అభివృద్ధి సాగుతుందన్నారు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులు బొడ్డు కేశవరావు మేకల వెంకటేష్ ముక్కెర మురళి మదన్ సింగ్ దండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొరేగం గ్రామంలో గౌతమ్ బుద్ధుని విహారానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలి

### నారాయణ పటేల్ కు వినతి పత్రం అందజేత

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** ముధోల్ మండలంలోని బొరిగాం గ్రామ భౌద్ధ



సంగానికి చెందిన నాయకులు భోస్లే నారాయణ్ రావు పటేల్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి బొరిగమ్ గ్రామం లో భౌద్ధ విహారం నిర్మించడానికి మాకు ఒక 1ఎకరం వరకు భూమిని ఇప్పించండి అని కోరేరు. ముధోల్ తాలూకా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భోస్లే నారాయణ్ పటేల్ గారూ వారికి సానుకూలంగా స్పందించి మి సమస్యను కలెక్టర్ ద్రుష్టి కి తీసుకెళ్తాను అలాగే బొరిగమ విడిసి సభ్యుల దృష్టికి కూడా తీసుకెళ్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. లతీఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మైనారిటీ మరియు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చేంద్రే గారు మరియు మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గారూ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి నష్టపరిహారం ఇప్పించి బాసటగా నిలిచిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు


**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని షాపూర్ నగర్



లో, భవన నిర్మాణ ఓనర్ జమీన్ దగ్గర గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ పనులు చేస్తున్న, మనీ అనే భవన భవన నిర్మాణ కార్మికుడు, ఓనర్ జమీన్, మన్ని కి రావలసిన ఒక్క నెల వేతనం రావాల్సి ఉండగా ఓనర్ జమీన్ వేతనం ఇవ్వకుండా మనీ మేస్త్రి కార్మికుడిని చాలా దురుసుగా మాట్లాడి బెదిరించి పంపించేవాడు.. భవన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన సన్నిహితుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు అండగా ఉంటూ న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కార్మికునికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ ఓనర్ జమీన్, తో మాట్లాడి మనీ కి రావాల్సిన ఒక్క నెల వేతనం మొత్తం ఇప్పించడం జరిగింది. మనీ మేస్త్రి భవన నిర్మాణ కార్మికుడు మాట్లాడు తూ ఆపదలో వున నన్ను ఒక దేవుడిలా నన్ను మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## దిగంబర్ మాశెట్టి వార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశెట్టి వార్ మృతి పట్ల ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సంతాపం వ్యక్తం చేసారు. అయన మృతి మన



ప్రాంతానికి తీరని లోటన్నారు. మున్సిపల్ చైర్మన్ గా, మార్కెట్ కమిటి చైర్మన్ గా, డిసిసి అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు అమోఘం అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాలు ఉన్న వ్యక్తి మా శెట్టి వార్ సరస్వతీ శిశు మందిరాల అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. తన తల్లి పేరిట కోట్లాది రూపాయల విలువైన సుభద్ర వాటిక భూమిని శిశు మందిరి కోసం ఇచ్చారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## సామాన్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దశదినకర్మలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



**మద్దూరు ( మనవెలుగు ) అక్టోబర్ 26 :** ఇటీవలే మరణించిన మద్దూరు మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లాపు శివరాజు, కుమారుడు కల్లాపు సతీష్, గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే శనివారం దశదినకర్మ ఉండడం వల్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కల్లాపు సతీష్, దశదినకర్మకు విచ్చేసి సతీష్ మన మధ్యలో లేని లోటు చాలా బాధాకరంగా ఉందని అన్నారు కుటుంబ సభ్యులకు అధర్య పడుద్దోని ధైర్యాన్ని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటుందని చెప్పడం జరిగింది

# జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న షాపులను తొలగించకుండా కాపాడాలి

### - కొలాన్ హన్మంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆర్జీకే చిరు వ్యాపారులు



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార షాపులను జీహెచ్ఎంసీ వారు తొలగించకుండా కాపాడాలని శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలాన్ హన్మంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... గత 13 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాల నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల రోడ్డు ప్రక్కన వారి జీవనోపాధి కోసం చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామ న్నారు. కాని ప్రస్తుతం తమ పొట్టకొట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు తమ షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారనీ వాపోయారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి చిరు వ్యాపారస్తులు యెధావిధిగా వ్యాపారాలు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, అట్టి స్థలాలను తమకే చెందేవిదంగా కేటాయించి న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అందుకు కొలాన్ హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి తప్పకుండా చిరువ్యాపారులకు న్యాయం జరిగేవిదంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులు శ్రీనివాస్ రెడ్డి, భాన్సాడ వెంకటేష్,నర్సింహా, నాగభూషణం, మహేష్,పుష్పలత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి



### ఎకరానికి 40 బస్తాల చొప్పున నష్టపరిహారం అందించాలి

### విత్తన కంపెనీలు డీలర్స్ బాధ్యత వహించాలి

### ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 26 :** సుజాతనగర్ మండలంలోని పలు గ్రామాలలో వరి పంట రైతులు 12 62 వరి రకం విత్తనాలను ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో పంట వేశారు. 160 రోజులకు రావలసిన వరి పంట 100 రోజులకి కంకి ఈనింది. కొంత పొట్ట దశకు మరికొంత కంకి దశకు వచ్చింది ఏపుగా పెరిగిన వరి మాత్రం నాలుగు రకాలలో రూపాంతరం చెందడంతో పంటను గమనించిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 350 ఎకరాలలో 150 మంది రైతులు 450 ప్యాకెట్ల వరి విత్తనాలను విక్రయించి సాగు చేశారు. రైతులు ద్వారా ఆ విషయం తెలుసుకున్న ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ జిల్లా రైతు సంఘం నాయకులతో కలిసి 12 62 రకం వరి పంటలను పరిశీ లించి విక్రయించిన డీలర్స్ తో మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..ఎకరానికి 40 వేల రూపా యలు పెట్టుబడి పెట్టి వరి పంటలను సాగు చేస్తే నాణ్యత లేని విత్తనాలను తెలియక వాడటం వలన రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి 40 బస్తాలు చొప్పున నష్టపరిహారం రైతులకు అందించాలని దీని బాధ్యతను డీలర్స్ కంపెనీ యాజమా న్యం పూర్తి బాధ్యత వహించాలని తెలిపారు. నష్టపోయిన రైతులకు కంపెనీ తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని లేనిపక్షంలో ఆందోళనలో ఉదృతం చేస్తామని రైతులకు న్యాయం జరిగేదాకా రైతులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు సలిగంటి శ్రీను రైతు సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు రైతు సంఘం నాయకులు తాళ్లూరి ధర్మారావు సిపిఐ నాయకులు వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ మేకల వెంకటేష్ ముక్కెర మురళి మదన్ సింగ్ గణేష్ కిలారి రామచంద్ర రావు భాగం రామ్మోహన్ రావు సత్యం చింతల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడికి పశువుల బలి



### అటవీ అధికారులు నిర్లక్ష్యం

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 26 :** సారంగాపూర్ మండలంలో చిరుత దాడులు పెరిగిపోతున్నాయని, గ్రామస్తులు భయంతో ఉన్నారు అటవీశాఖ అధికారులు స్పందించడం లేదని, చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండలంలోని సహాయాద్రి అడవిలో చిరుత దాడులు పెరుగుతున్నాయి. మూడు రోజులుగా పశువులను మేపడానికి వెళ్ళినప్పుడు, చిరుతలు మేకలపై దాడి చేస్తూ వాటిని చంపుతున్నాయి. శనివారం రవీంద్ర నగర్ తండాలో మేకల కాపరి మూడు మేకలను చిరుతలు తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల గ్రామస్థులు భయంతో ఉన్నారు. ప్రత్యేకంగా ఈప్పచెలమే, పెండల్దరి, కుప్టి దుప్పెతాండ, కౌట్ల బి, హనుమాన్ తండా, రవీంద్ర నగర్ తండా, మహావీర్ తండా ప్రజలు ప్రాణ భయంతో గడుస్తున్నారు. ప్రతిరోజూ అటవీ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నప్పటికీ, వారు స్పందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.

## రోజుకో బాయిల్డ్ ఎగ్ తింటే ఆరోగ్యానికి ఎన్నో లాభాలట.. అవేంటో తెలుసా..?

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలుచేసే ఎన్నో పోషకాలుంటాయి. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే.. కొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందామా.. %సుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలుచేసే ఎన్నో పోషకాలుంటాయి. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే.. కొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందామా..

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్-%ూ%, కాల్షియం, ఐరన్, విటమిన్-%ణ%, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటంవల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.